# సాక్షి

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం । 5 । జూన్ । 2024






**సోమశిలలో 7.344 టీఎంసీలు**

సోమశిల: జలాశయంలో మంగళవారానికి 7.344 టీఎంసీలు ఉన్నాయి. దిగువకు 210 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



**బంగారం ధరలు**

| | |
|---|---|
| 24 క్యారెట్లు (10 గ్రా) | రూ.74,330 |
| 22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా) | రూ.6,657 |
| 3 శాతం జీఎస్టీతో | రూ.6,857 |
| నవర (8 గ్రా) | రూ.54,856 |

గరిష్టం/కనిష్టం
39.2 /28.6

**వాతావరణం**

వాతావరణంలో తేమ 63 శాతం ఉంది. జిల్లాలో మంగళవారం అక్కడక్కడ వాతావరణ మేఘావృతంగా ఉంటుంది. కొన్ని చోట్ల ఉక్కపోత ఉండనుంది.



పోస్టల్ బ్యాలెట్ వివరాలను రాజకీయ పార్టీల ఏజెంట్లకు చూపిస్తున్న సిబ్బంది



పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తున్న సిబ్బంది



ఈ వీఎంలో ఓట్లను లెక్కిస్తున్న కౌంటింగ్ సిబ్బంది

## న్యూస్‌రీల్

### డీసీసీబీ చైర్మన్ పదవికి కామిరెడ్డి రాజీనామా



నెల్లూరు (వీఆర్సీసెంటర్): జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ) చైర్మన్ పదవికి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మంగళవారం రాజీనామా చేశారు. రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడంతో ఆయన మనస్తాపానికి గురై తన పదవికి రాజీనామా చేసి పత్రాన్ని డీసీసీబీ సీఈఓ శ్రీనివాసరావుకు పంపారు. 2021 జూలై 17వ తేదీ నుంచి ఆయన డీసీసీబీ చైర్మన్‌గా పదవిలో కొనసాగుతున్నారు. 2024 జూలై 17వ తేదీ వరకు పదవీకాలం ఉన్నప్పటికి ఒకటిన్నర నెల ముందుగానే ఆయన రాజీనామా చేశారు.

### కార్యకర్త నుంచి ఎమ్మెల్యే స్థాయికి..

- కష్టాలను అధిగమించి ప్రత్యర్థితో పోరాడి గెలిచిన తాటిపర్తి

యర్రగొండపాళెం: వైఎస్సార్‌సీపీకి 15 ఏళ్లుగా నిజాయతీగల కార్యకర్తగా పనిచేసిన తాటిపర్తి చంద్రశేఖర్‌కు ఫలితం దక్కింది. మంగళవారం జరిగిన కౌంటింగ్‌లో ఎమ్మెల్యేగా ఆయన ఘన విజయం సాధించారు. సింగరాయకొండలో సామాన్య కార్యకర్తగా పని చేస్తున్న ఆయన్ను గుర్తించిన ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యర్రగొండపాళెం (ఎస్సీ) టికెట్ ఇచ్చి గౌరవించారు. ఆ గౌరవాన్ని నిలుపుకోవడానికి నియోజకవర్గానికి కొత్త అభ్యర్థి అయినా గ్రామ స్థాయి కార్యకర్త నుంచి మండల స్థాయి నాయకుల వరకు ఆయన కలుపుకొనిపోయారు. నాయకుల మధ్య ఉన్న వర్గ విభేదాలను ఆయన ఎంతో సహనంతో పరిష్కరించగలిగారు. అందరినీ సమన్వయ పరచడంలో ఆయన అనేక ఒత్తిళ్లను ఎదుర్కొన్నారు. అనతి కాలంలోనే నియోజకవర్గంలో ఉన్న సమస్యలను తెలుసుకుని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వచ్చారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న నీటి సమస్యను వెను వెంటనే పరిష్కరించగలిగారు. అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను తన సొంత నిధులతో మరమ్మతులు చేయించి ఆయా ప్రాంత ప్రజల మన్ననలు పొందారు. ప్రత్యర్థి టీడీపీ వర్గానికి చెందిన వారు అడుగడుగునా పెట్టిన కష్టాలను ఎదుర్కొంటూ ఆయన ఎన్నికల్లో ముందుకు సాగారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీ చేస్తున్న కార్యక్రమాలకు అభ్యంతరం చెబుతూ ఆర్వోకు ఫిర్యాదు చేయడం, కేసులు నమోదు చేయించడం వంటి కష్టాలను సైతం అధిగమించి ప్రత్యర్థితో పోరాడిన ఆయనను నియోజకవర్గ ప్రజలు 5,477 ఓట్ల మెజార్టీతో గెలిపించారు. తన స్వగ్రామమైన సింగరాయకొండలో చేసిన స్వచ్ఛంద సేవలు ఈ ఎన్నికల్లో బాగా పని చేశాయని చెప్పవచ్చు. తాటిపర్తి చంద్రశేఖర్ వదిన, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు వనజ, ఆయన భార్య భాగ్యసీమ చౌదరి, కుమార్తె ఆకాంక్ష ఇంటింటికీ తిరిగి చేసిన ప్రచారం నియోజకవర్గ ప్రజలు గుర్తించి వారికి తగిన ఫలితాన్ని అందించారు. వైఎస్సార్ సీపీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, సచివాలయాల కన్వీనర్లు ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవటానికి తమ స్థాయికి మించి కష్టపడ్డారని చెప్పవచ్చు.

### కౌంటింగ్ వేళ బయటకు రాని జనం

గూడూరు రూరల్ : 2024 ఎన్నికల అనంతరం కౌంటింగ్ ఎప్పుడు జరుగుతుందోనని ఎదురు చూసిన ప్రజలు మంగళవారం ఎన్నికల కౌంటింగ్ మొదలైనప్పటి నుంచి బయటకు రాకుండా ఇళ్లకే పరిమితమయ్యారు. నిత్యం రద్దీగా ఉండే బజారు వీధి, ముత్యాలపేట రోడ్డు, ఆస్పత్రి రోడ్డు మంగళవారం ప్రజలు లేక నిర్మానుష్యంగా మారాయి. దీనికితోడు విజయావకాశాలు ఉండే పార్టీల నాయకులు, కార్యకర్తలు ముందస్తుగా బాణసంచా కాల్చి సంబరాలు చేసుకుంటే వివాదాలు ఏర్పడే అవకాశం ఉందని ముందస్తుగా పోలీసులు ఎక్కడిక్కడ బందోబస్తును పటిష్టం చేశారు. ఈ క్రమంలో రైల్వేస్టేషన్, బజారు వీధి, సంగం థియేటర్, ఆస్పత్రి రోడ్డు, గాంధీబొమ్మ కూడలి, బనిగేసాహెబ్ పేట, ప్రముఖుల ఇళ్ల వద్ద భారీ బందోబస్తు నిర్వహించారు.

# కూటమిదే విజయం


ప్రభాకర్‌రెడ్డి


ప్రశాంతిరెడ్డి


కాకర్ల సురేష్


ఆనం


నారాయణ


కృష్ణారెడ్డి


సోమిరెడ్డి


నాగేశ్వరరావు


శ్రీధర్‌రెడ్డి

- ఎనిమిది స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు గెలుపు
- ఆత్మకూరు, ఉదయగిరిలో ఉత్కంఠగా సాగిన కౌంటింగ్
- నెల్లూరు పార్లమెంట్ సైతం టీడీపీ ఖాతాలోనే

**నెల్లూరు జిల్లాలో అసెంబ్లీ, నెల్లూరు పార్లమెంట్ విజేతలు**

| నియోజకవర్గం | విజేత | ప్రత్యర్థి | మెజార్టీ |
|---|---|---|---|
| ఉదయగిరి | కాకర్ల సురేష్ | మేకపాటి రాజగోపాల్‌రెడ్డి | 9,621 |
| ఆత్మకూరు | ఆనం రామనారాయణరెడ్డి | మేకపాటి విక్రమ్‌రెడ్డి | 7,576 |
| నెల్లూరు సిటీ | పొంగూరు నారాయణ | ఎండీ ఖలీల్ అహ్మద్ | 72,489 |
| కావలి | కావ్య కృష్ణారెడ్డి | రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి | 30,948 |
| సర్వేపల్లి | సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి | కాకాణి గోవర్ధన్‌రెడ్డి | 15,994 |
| కోవూరు | వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి | నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి | 54,583 |
| కందుకూరు | ఇంటూరు నాగేశ్వరరావు | బుర్రా మధుసూదన్‌యాదవ్ | 18,558 |
| నెల్లూరు రూరల్ | కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి | ఆదాల ప్రభాకర్‌రెడ్డి | 34,139 |
| **నెల్లూరు పార్లమెంట్** | | | |
| | వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి | వేణుంబాక విజయసాయిరెడ్డి | 2,45,902 |

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో కూటమినే విజయం వరించింది. ఎనిమిది అసెంబ్లీ స్థానాలతో పాటు పార్లమెంట్ స్థానంలో కూడా టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. సింహపురి చరిత్రలో టీడీపీ తొలిసారిగా క్లీన్ స్వీప్ చేయడం ఇదే ప్రప్రథమంగా చెప్పొచ్చు. జిల్లాలో ఆత్మకూరు అభ్యర్థి ఆనం 7,576 ఓట్లు,, ఉదయగిరి టీడీపీ అభ్యర్థి 9,621 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా, మిగతా అభ్యర్థులందరూ భారీ మెజార్టీలతో గెలుపొందారు. కౌంటింగ్ ప్రారంభం నుంచి కూడా ఆత్మకూరు, ఉదయగిరి, సర్వేపల్లి, కావలి, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొదటగా పలు రౌండ్లలో వైఎస్సార్‌సీపీ, ఆధిక్యం సాధించినా అంతిమంగా టీడీపీ ఖాతాలోకే వెళ్లాయి. తొలిరౌండ్ నుంచి నెల్లూరు నగరం, కోవూరు నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు ఆధిక్యం కొనసాగించారు. ఈ రెండు నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందారు. నెల్లూరు పార్లమెంట్ సెగ్మెంట్‌లో తొలి రౌండ్ నుంచి టీడీపీకి మెజార్టీ కనిపించింది.

**ఎన్నికలు హోరాహోరీగా సాగినా..**

ఈ సార్వత్రిక ఎన్నికలు ప్రధాన రాజకీయ పార్టీల మధ్య హోరాహోరీగా సాగాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదల నుంచి ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారం హోరెత్తించి రాజకీయ వ్యూహ ప్రతివ్యూహలతో ముందుకెళ్లారు. అధికార పక్షం మాత్రం ప్రభుత్వం చేసిన సంక్షేమం నమ్ముకుని వెళ్లింది. కూటమి మాత్రం ధన ప్రవాహంతో ఎన్నికల్లోకి వెళ్లింది. ప్యాకేజీలతో లీడర్లను, నోట్ల కట్టలతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారు. చివరకు సంక్షేమం కంటే ధన ప్రవాహమే పని చేసిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులే విజయం సాధించారు.

**ఏకపక్షంగా సాగిన నెల్లూరు సిటీ**

నెల్లూరు నగర అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా సాగాయి. నగర నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా ముస్లిం మైనార్టీకి చెందిన ఓ సామాన్య వ్యక్తి ఖలీల్ అహ్మద్‌కు వైఎస్సార్‌సీపీ అవకాశం కల్పించింది. టీడీపీ మాత్రం మాజీ మంత్రి నారాయణను రంగంలోకి దింపింది. ఎన్నికల్లో నారాయణ నోట్ల కట్టలను ప్రవహించేలా చేశారు. లీడర్లను లక్షలకు లక్షలు ఇచ్చి కొనుగోలు చేశారు. ఓటర్లకు వేల రూపాయలు పంచి పెట్టడంతో ఫలితాలు ఏకపక్షంగానే వచ్చాయి. కోవూరులో టీడీపీకి భారీ ఆధిక్యం వచ్చింది. నెల్లూరు రూరల్, కావలి, కందుకూరు నియోజకవర్గాల్లో తొలి రౌండ్ నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులే ముందంజలో ఉన్నారు. సర్వేపల్లిలో వైఎస్సార్‌సీపీ తొలి మూడు రౌండ్లల్లో మెజార్టీ వచ్చినా ఆపై రౌండ్లల్లో టీడీపీకే మెజార్టీ వచ్చింది.

**టీడీపీ ఖాతాలోనే నెల్లూరు పార్లమెంట్**

నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఖాతాలోకి వెళ్లింది. పార్లమెంట్ సెగ్మెంట్‌లో తొలి రౌండ్ నుంచి ఎన్నికల ఫలితాల్లో టీడీపీదేపై చేయిగా మారింది.. చివరి రౌండ్ వరకు టీడీపీకే మెజార్టీ వచ్చింది. 2,45,902 ఓట్లతో వేమిరెడ్డి విజయం సాధించారు.

## ప్రశాంతంగా సాగిన ఎన్నికల కౌంటింగ్

- పక్కా ఏర్పాట్లతో ప్రశంసలు పొందిన అధికార యంత్రాంగం



కౌంటింగ్ కేంద్రంలో ఈవీఎంలో ఓట్లను ఏజెంట్లకు చూపిస్తున్న కౌంటింగ్ సిబ్బంది

నెల్లూరు(దర్గామిట్ట): సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపునకు జిల్లా యంత్రాంగం పక్కా ఏర్పాట్లు చేయడంతో అందరి ప్రశంసలు పొందింది. వాహనాల పార్కింగ్ వద్ద నుంచి సిబ్బందిని, ఏజెంట్లను, మీడియా ప్రతినిధులను కౌంటింగ్ కేంద్రానికి తీసుకురావడంలోనూ, సెల్‌ఫోన్లు తదితరాలను భద్రపరచడంలోనూ అందరికి ఆహారం, నీరు తదితరాలు అందించడంలోనూ, వేసవి తీవ్రత నేపథ్యంలో అవసరమైన వైద్య సేవలను సిద్ధం చేయడంలోనూ జిల్లా యంత్రాంగం, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరినారాయణన్ నేతృత్వంలో పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. ఇక ప్రధాన ఓట్ల లెక్కింపు కూడా ప్రణాళికాబద్ధంగా ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనల మేరకు పూర్తి స్థాయిలో చేయడంలో జిల్లా అధికార యంత్రాంగం అందరూ మెచ్చేలా విధులు నిర్వహించింది. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరినారాయణన్ ఓ వైపు నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలిస్తూనే మరో వైపు మిగిలిన 8 నియోజకవర్గాలకు సంబంధించి జరుగుతున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. కందుకూరు నియోజకవర్గం 20 రౌండ్లలో, కావలి 23 రౌండ్లు, ఆత్మకూరు 20 రౌండ్లు, కోవూరు 24 రౌండ్లు, నెల్లూరుసిటీ 18 రౌండ్లు, నెల్లూరు రూరల్ 21 రౌండ్లు, ఉదయగిరి 24 రౌండ్లు, సర్వేపల్లి 21 రౌండ్లలోనూ పూర్తి చేశారు. ఓట్ల లెక్కింపు నిర్దేశించిన సమయానికి పూర్తి చేయడంతో పాటు రౌండ్ల వారీగా ఎప్పటికప్పుడు ఫలితాలను సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా మీడియాకు అందచేశారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు శాఖ ఓట్ల లెక్కింపు జరుగుతున్న ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాల వద్ద విస్తృతమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

# నీట్ ఫలితాల్లో నెల్లూరు టాపర్లు

నెల్లూరు(అర్బన్): ఎంబీబీఎస్, బీడీఎస్ వంటి డాక్టర్ కోర్సుల్లో చేరేందుకు జాతీయ స్థాయిలో మే నెల 5న నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షల ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 4,061 మంది పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 3,996 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 74 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జాతీయ స్థాయిలో ఎయిమ్స్ వంటి ఉన్నత స్థాయి వైద్య విద్యా సంస్థల్లో, రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో సీటు సాధించాలనే పట్టుదలతో ఎన్‌టీఏ విధించిన కఠిన నిబంధనలతో పరీక్షలు రాశారు. జిల్లాలో అక్షర విద్యాలయం, వీఆర్ ఐపీఎస్ , గీతాంజలి ఇంజినీరింగ్ , కావలి ఆర్ఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల, తడలోని పద్మావతి సీబీఎస్ఈ, గూడూరు శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో పరీక్షలు జరిగాయి.

జిల్లాలో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులు నీట్ ఫలితాల్లో పలువురు విద్యార్థులు జాతీయ స్థాయిలో మంచి ర్యాంకులు సాధించారు. నగరానికి చెందిన కె.సందీప్‌చౌదరి 720 మార్కులతో 1వ ర్యాంకు కై వసం చేసుకున్నాడు. కె.వెంకటసాత్విక్ 715 మార్కులతో 106వ ర్యాంకు , సౌరభ్‌రెడ్డి 715 మార్కులతో 135 ర్యాంకు, బి.షణిశ్రీశశాంక్ 705 మార్కులతో 1310 ర్యాంకును సాధించారు.

**కార్డియాలజిస్ట్‌నవుతా**



మా తల్లిదండ్రులు సుగుణమ్మ, పెంచలరెడ్డి. తండ్రి ప్రైవేట్ ఉద్యోగి. కష్టపడి నన్ను చదివించారు. నాకు 658 మార్కులు వచ్చాయి. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదివాను. నేను కార్డియాలజిస్ట్ అవుతా. ప్రజలకు సేవ చేస్తాను.

– తానా దీక్షిత, రాపూరు

**న్యూరోసర్జన్ అవుతా**



మా తల్లిదండ్రులు హేమలత, నారాయణ. మా తండ్రి చిన్న పాటి స్వర్ణకారుడు. నాకు చదువంటే ఇష్టం. మా తల్లిదండ్రులు కష్టం చేసి నన్ను చదివించారు. నేను డాక్టర్ కోర్సు పూర్తి చేసి అనంతరం న్యూరో సర్జన్‌గా సూపర్ స్పెషాలిటీ కోర్సు చేసి ప్రజలకు వైద్య సేవలందిస్తా

– ఎం.యశ్వంత్‌కుమార్, ఆచారివీధి, నెల్లూరు

# కొండెక్కిన చికెన్ ధరలు



సీతారామపురం: కొద్ది రోజులుగా చికెన్ ధరలు కొండెక్కి కూర్చొన్నాయి. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో చికెన్ ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఇటీవల వరకు రూ.200 పలికిన కేజీ చికెన్ ధర ఇప్పుడు ఏకంగా రూ.300కు చేరడంతో సామాన్యులు హడలిపోతున్నారు. స్కిన్ లెస్ కేజీ రూ.330, బోన్‌లెస్ కేజీ రూ.350 వంతున విక్రయిస్తుండడంతో పొయ్యి మీదకు చేరకముందే మాంసం ధరలు మండిపోతున్నాయి. ముక్క లేనిదే ముద్ద దిగని కొందరు మాంసం ప్రియులు మాత్రం కేజీ చికెన్‌కు బదులు అర కేజీతో సర్దుకుంటున్నారు. వేసవి తీవ్రత నేపథ్యంలో కోళ్ల ఉత్పత్తి తగ్గిపోవడంతో డిమాండ్ అధికమైందని, దీంతో చికెన్ ధరలు భారీగా పెరిగాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. చికెన్ ధరలు అమాంతంగా పెరగడంతో కనీసం కూరగాయలతో సరిపెట్టుకుందామనుకున్నా.. అవి కూడా ధరలు మండిపోతున్నాయి. దీంతో ఏదైనా ఒకటే కదా అని చికెన్ ప్రియులు సరిపెట్టుకున్నారు.

# కొలతల్లో కోత

- కొన్ని పెట్రోలు బంకుల్లో మోసాలు
- లీటర్‌కు 200 ఎంఎల్ తక్కువగా వస్తున్న వైనం
- జిల్లాలో రోజుకు నగటున 14 లక్షల లీటర్ల డీజిల్, పెట్రోలు విక్రయాలు
- తనిఖీలు జరుగుతున్నా యథేచ్ఛగా మోసాలు
- కేసులు నమోదవుతున్నా ఆగని అక్రమాలు

| |
|---|
| జిల్లాలో పెట్రోల్ బంకులు **200** |
| రోజు అమ్మే డీజిల్ (సగటున) **8** లక్షల లీటర్లు |
| రోజూ విక్రయించే పెట్రోలు (సగటున) **6** లక్షల లీటర్లు |

ప్రతి రోజూ కొత్తగా రోడ్డెక్కే వాహనాలు పెరుగుతున్నాయి. ఫలితంగా ఇంధన వినియోగం పెరిగింది. దీంతో కొందరు పెట్రోలు బంకుల నిర్వాహకులు అక్రమార్జనకు తెరలేపారు. పలు చోట్ల కల్తీ జరుగుతుండగా.. వినియోగదారులను బురిడీ కొట్టించి తక్కువ ఇంధనం పోస్తున్నారు. బంకుల్లో కనీస సౌకర్యాలను కల్పించడం లేదంటూ వాహనదారులు గగ్గోలు పెడుతున్న ఘటనలు జిల్లాలో నిత్యం వెలుగు చూస్తున్నాయి.. తనిఖీలు నిర్వహించి అంతా సక్రమమేనా? లేదా? అంటూ అసలు సంగతి తేల్చాల్సిన పౌర సరఫరాలశాఖ అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడటం లేదు. తూనికలు, కొలతలుశాఖ అధికారులు మాత్రం ఫిర్యాదులపై సందించి తనిఖీలు చేస్తున్నా పెట్రోలు బంకుల్లో మోసాలు మాత్రం ఆగడం లేదు.



సాక్షిప్రతినిధి, నెల్లూరు: జిల్లాలో నెల్లూరు నగరంతో పాటు పలు రూరల్ ప్రాంతాల్లోని పెట్రోల్ బంకుల్లో మోసాలకు అంతేలేదు. డీజిటల్ మీటర్లకు ప్రత్యేకంగా చిప్‌లు ఏర్పాటు చేసి డీజిల్, పెట్రోలు కొలతల్లో కోతలతో వాహనదారులను దోచుకుంటున్నారు. నగరంలోని పలు పెట్రోలు బంకులతో పాటు కోవూరు, జాతీయ రహదారుల వెంబడి ఉన్న కొని బంకుల్లో కూడా మోసాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. నిబంధనల ప్రకారం లీటరుకు 5 ఎంఎల్ ఇంధనం తక్కువ రావొచ్చు. అంతకంటే ఎక్కువుగా వస్తే మాత్రం అనుమానించాల్సిందే. కొన్ని బంకుల్లో 50 ఎంఎల్ నుంచి 100 ఎంఎల్ వరకు తేడా వస్తున్నట్లుగా వాహనదారులు వాపోతున్నారు. తూనికలు, కొలతల శాఖ అధికారులు అడపాదడపా చేసిన తనిఖీల్లో కూడా భారీగానే మోసాలు వెలుగులోకి వచ్చాయి. నెల్లూరు, ఆత్మకూరు, బుచ్చిరెడ్డిపాళెం, ఉదయగిరి, కావలి ప్రాంతాల్లోని పెట్రోలు బంకుల్లో అధికంగా మోసాలు జరుగుతున్నట్లు ఆరోపణలున్నాయి. బంకుల్లో కేటుగాళ్లు పెట్రోల్, డీజిల్‌లో రేషన్, తెల్ల కిరోసిన్‌ను కలిపి విక్రయిస్తున్నారని, దీంతో వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఆయిల్ నిల్వల ట్యాంకర్ల నుంచి బంకుకు సరఫరా చేసే క్రమంలోనే కల్తీ జరుగుతున్నట్లుగా ఆరోపణలున్నాయి. ఇప్పటికి కొన్ని చోట్ల తాగు నీరు, మూత్రశాలలు ఇతరత్రా సౌకర్యాలు అందుబాటులో లేవు.

**కన్నెత్తి చూడని అధికారులు..**

రికార్డుల్లో చూపినట్లుగా నిల్వలున్నాయా లేదా.. నిర్వహణ తీరు తదితర అంశాలను పరిశీలించాల్సిన బాధ్యత పౌరసరఫరాల శాఖది. పెట్రోలు, డీజిల్‌ను సరిగ్గా కొడుతున్నారా.. వాహనాల్లో నింపే క్రమంలో అక్రమాలేమైనా జరుగుతున్నాయా.. ఇంధనం పోసే యంత్రాలను తూనికలు, కొలతల శాఖాధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలి.. జిల్లా పౌరసరఫరాల శాఖాధికారులు పరిస్థితి మరీ దారుణంగా ఉంది. అసలు తమ పరిధిలో ఉన్న బంకుల్లో ఎంత మేర నిల్వలున్నాయో కూడా చెప్పలేకపోతున్నారు. తూనికలు, కొలతలు శాఖ అధికారులు మాత్రం అడపా దడపా తనిఖీలు నిర్వహిస్తు కేసులు నమోదు చేస్తున్నారు. అయినా కూడా మోసాలు మాత్రం అడ్డుకట్టపడలేకపోతున్నాయి.

**చట్టాలు తెలుసుకొందాం**

వినియోగదారుల పరిరక్షణ చట్టం 1986లోని 13 (సీ) సెక్షన్ ప్రకారం ఇంధనం కొనుగోలు చేసే ముందు స్వచ్ఛతను పరీక్షించుకోవచ్చు. ప్రతి పెట్రోలు బంకు నిర్వాహకులు స్వచ్ఛతను పరిశీలించే ఫిల్టర్ పేపర్లు, సాంద్రతను పరీక్షించుకునేందుకు హైడ్రోమీటర్, థర్మామీటర్‌లను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి. నాణ్యతను పరీక్షించుకోవడానికి ముందుకొచ్చే వారికి అందించాలి. పెట్రోలు, డీజిల్ సక్రమంగానే కొడుతున్నారా లేదా అని పరీక్షించుకునేందుకు వీలుగా 5 లీటర్ల పావులు (జార్) కూడా అందుబాటులో ఉంటాయి.


కౌంటింగ్ ఏజెంట్లను తనిఖీ చేస్తున్న సిబ్బంది


కౌంటింగ్ కేంద్రం వద్ద ఏజెంట్లు


ఏజెంట్లను లోపలికి పంపిస్తున్న పోలీసులు

# ప్రశాంతంగా ముగిసిన కౌంటింగ్ ప్రక్రియ

**నెల్లూరు(క్రైమ్):** పటిష్ట భద్రత.. విస్తృత తనిఖీలు.. మొబైల్ పార్టీల పహారా నడుమ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంగళవారం శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగింది. కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. కౌంటింగ్ ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు, ఇటు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఎస్పీ కె.ఆరీఫ్ హాఫీజ్ పర్యవేక్షణలో కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరిగింది. పోలీసు అధికారులు తెల్లవారుజాము నుంచే కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది అందర్నీ క్షుణ్ణంగా తనిఖీలు చేసిన అనంతరం కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన లెక్కింపు ప్రక్రియ సాయంత్రంతో ముగిసింది. కౌంటింగ్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అప్రమత్తమయ్యారు. అన్ని స్టేషన్ల పరిధిలో 144 సెక్షన్‌ను విధించారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి పికెట్‌లు ఏర్పాటు చేశారు. అల్లర్లు సృష్టించే అవకాశం ఉన్న రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్‌ను పలుచోట్ల ముందస్తు బైండోవర్‌లు చేశారు. మొబైల్‌పార్టీలు స్టేషన్ పరిధిలో అన్నీ ప్రాంతాల్లో తిరుగుతూ ఎక్కడ చిన్నపాటి అల్లర్లు జరగకుండా చర్యలు తీసుకున్నారు. గురువారం వరకు జిల్లాలో 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉంచారు. జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలో పోలీసు గస్తీని ముమ్మరం చేశారు. ఆరు పోలీసుస్టేషన్ల పరిధిలో స్థానిక పోలీసు అధికారులు తమ సిబ్బందితో కలిసి అన్ని ప్రాంతాల్లో తిరుగుతూ శాంతియుత వాతావరణానికి ఇబ్బందులు కలగకుండా చూశారు. మొత్తంగా ఎన్నికల కౌంటింగ్ సజావుగా, ప్రశాంతంగా ముగిసింది.


కౌంటింగ్ కేంద్రం వద్ద పోలీసు బలగాలు


ఈవీఎంలను తీసుకెళ్తున్న సిబ్బంది


ఆల్కాహాల్ టెస్ట్ చేస్తున్న పోలీసులు

## క్లుప్తంగా

### నీట్‌లో 'కిశోర్స్ రత్నం' విజయకేతనం


విద్యార్థినికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న విద్యాసంస్థల నిర్వాహకులు

**నెల్లూరు(అర్బన్):** నీట్ ఫలితాల్లో తమ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారని డాక్టర్ కిశోర్స్ రత్నం విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రామ్మూర్తి నాయుడు పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను మాగుంట లేఅవుట్లోని విద్యాసంస్థలో మంగళవారం అభినందించారు. ఆయన మాట్లాడుతూ 21 మంది విద్యార్థులతో నీట్ అకాడమీని ప్రారంభించామని చెప్పారు. నాగసింధు (646), నిత్యశ్రీ (626), శరణ్య (556), తపస్వి (526), బిందు (522), తిలగవతి (476) మార్కులను సాధించారని వివరించారు. వీరిని విద్యాసంస్థల డైరెక్టర్లు కృష్ణకిశోర్, వాసంతి కిశోర్‌లు, రోషిణి అభినందించారు. ప్రిన్సిపల్ మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సిమెంట్ లారీ బోల్తా


రోడ్డు పక్కన పడిపోయిన సిమెంట్ బస్తాలు

**మర్రిపాడు:** మండల కేంద్రంలోని మర్రిపాడు వద్ద నెల్లూరు – ముంబై జాతీయ రహదారిపై మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ కడప నుంచి సిమెంట్ లోడుతో నెల్లూరుకు వెళ్తుండగా మర్రిపాడు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సిమెంట్ బస్తాలు రోడ్డు పక్కన పడిపోయాయి. డ్రైవర్‌కు ఎటువంటి గాయాలు కాలేదు. సమాచారం అందుకున్న మర్రిపాడు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుంటున్నారు.

### కోవూరులో ఆత్మకూరు చిన్నారి


రూప

**ఆత్మకూరు:** ఈ చిత్రంలో కనిపిస్తున్న చిన్నారి కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఉంది. తన పేరు రూప అని, తమ ఊరు ఆత్మకూరని చెబుతోందని, తల్లిదండ్రులు తీసుకెళ్లాలని ఆత్మకూరు ఎస్సై కె.ముత్యాలరావు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడారు. తన తల్లిదండ్రుల పేర్లు సరిత, బాలు అని, తమ్ముడు పేరు శరత్‌దాస్ అని చెబుతోంది. తల్లిదండ్రులు కోవూరుకు వెళ్లి చిన్నారిని తీసుకెళ్లాలని ఆయన పేర్కొన్నారు.

## పెంచలకోనలో భారీ వర్షం



**రాపూరు:** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ప్రజలు ఉదయం నుంచి ఎండవేడిమి, ఉక్కపోతతో అల్లాడారు. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణంలో మార్పు వచ్చి గాలి, ఉరుములతో భారీ వర్షం కురిసింది. రాపూరు తదితర గ్రామాల్లో చల్లని గాలులు వీయడంతోపాటు చిరుజల్లులు కురిశాయి. వాతావరణం చల్లపడడంతో ప్రజలు ఉపశమనం పొందారు.

## ఎన్‌ఎంఎంఎస్‌లో విద్యార్థుల ప్రతిభ

**పెళ్లకూరు:** జాతీయ ఉపకార వేతన పరీక్ష (ఎన్‌ఎంఎంఎస్) ఫలితాల్లో తాళ్వాయిపాడు, చెంబేడు, పాలచ్చూరు, నెలబల్లి పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చూపారు. తాళ్వాయిపాడు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన వంకపూరి నేత్విక, మేకల అంకిత, పాగల దినేష్‌రెడ్డి, చెంబేడు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన లొక్కు గురుచరణ్, అంజూరు తేజశ్రీ, సమాధి తనూషా, పిన్నాబత్తిన వర్షిణి, పుట్టు గురువిష్ణు, పాలచ్చూరుకు చెందిన శ్రావ్య, నెలబల్లికి చెందిన హర్ష ఎన్‌ఎంఎంఎస్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉపకార వేతనానికి ఎంపికయ్యారు. వారిని ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు.

## నేత్రదానం

**చిల్లకూరు:** గూడూరు పట్టణంలోని కుమ్మరివీధికి చెందిన పేటేటి కొండయ్య (89) మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న సునీతా సేవా సంస్థ నిర్వాహకులు కొండయ్య కుటుంబసభ్యులైన రమేష్‌ను సంప్రదించి నేత్రదానం చేసేలా ఒప్పించారు. అనంతరం మోడ్రన్ ఐ కేర్ ఆస్పత్రి వారికి సమాచారం ఇచ్చారు. వారు మంగళవారం అక్కడికి చేరుకుని నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు సారంగం శ్రీనివాసులు మాట్లాడుతూ ఎవరైనా నేత్రదానం చేయాలనుకునే వారు 94404 55947, 94905 60404 ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## కండలేరులో 6.602 టీఎంసీలు

**రాపూరు:** కండలేరు జలాశయంలో మంగళవారం నాటికి 6.602 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 15 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 20, లోలెవల్ కాలువకు 10 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.


## వ్యక్తి ఆత్మహత్య

**కోవూరు:** పొట్టకూటి కోసం ఒడిశా నుంచి వచ్చిన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు.. సుజిత్ గడ్కర్ (35)కు వివాహమైంది. అక్కడ భార్యాభర్తల మధ్య గొడవలు జరిగాయి. దీంతో అతను మరో మహిళతో కలిసి రెండు నెలల క్రితం కోవూరు మండలం పోతిరెడ్డిపాళెం సమీపంలో ఉన్న ఓ లేఅవుట్ వద్దకు వచ్చి అక్కడే పలువురు ఒడిశా కూలీలతో కలిసి పని చేసుకుంటూ జీవిస్తున్నారు. సదరు మహిళతో మంగళవారం సుజిత్‌కు గొడవ జరిగింది. దీంతో ఆమె లేఅవుట్ నుంచి బయటకు వచ్చి ఆటో ఎక్కి వెళ్లిపోయింది. దీంతో సుజిత్ మనస్తాపానికి గురయ్యాడు. ఓ బిల్డింగ్‌లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న ఎస్సై రంగనాథ్‌గౌడ్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు. ఆయన వెంట రైటర్ రషీద్ ఉన్నారు.


మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

### నిమ్మ ధరలు (కిలో)

| | |
|---|---|
| పెద్దవి | : రూ.75 |
| సన్నవి | : రూ.35 |
| పండ్లు | : రూ.25 |



### నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

| | |
|---|---|
| బ్రాయిలర్ (లైవ్) | : 156 |
| లేయర్ (లైవ్) | : 120 |
| బ్రాయిలర్ చికెన్ | : 274 |
| బ్రాయిలర్ స్కిన్‌లెస్ | : 304 |
| లేయర్ చికెన్ | : 204 |



# 'కాలం' మారింది

**సెల్‌ఫోన్ల రాకతో మారిన పరిస్థితులు**
- స్మార్ట్‌వాచ్‌లపై యువత మోజు
- వాచ్ మెకానిక్‌లకు ఉపాధి కరువు


వివిధ రకాల గోడ గడియారాలు

**సీతారామపురం:** మన అవసరాలు తీరుస్తూ ఎంతగానో ఉపయోగపడిన వస్తువులు మారుతున్న కాలానికి అనుగుణంగా కనుమరుగవుతుంటాయి. వాటి స్థానంలో మరొకటి వచ్చి చేరుతుంటాయి. ఇందుకు చక్కటి ఉదాహరణ గోడ గడియారాలు, చేతి వాచ్‌లు. ఒకప్పుడు టైం చూసుకోవాలంటే ఇవే ఆధారం. వాటికి మంచి ఆదరణ ఉండడంతో ప్రతి సెంటర్లో దుకాణాలుండేవి. సంబంధిత మెకానిక్‌లకు కూడా చేతినిండా పని ఉండేది. కాలక్రమేణా స్మార్ట్‌వాచ్‌లు, మొబైల్‌ఫోన్ల రాకతో వాటి వినియోగం బాగా తగ్గిపోయింది. గడియారాల దుకాణాల స్థానంలో మొబైల్‌ఫోన్ల దుకాణాలు వెలిశాయి. మెకానిక్‌లకు పని కరువవడంతో వారి జీవనం దుర్భరంగా మారింది. సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కే కొద్దీ మార్కెట్‌లో పాతవాటికి గిరాకీ తగ్గుతోంది. దీంతో వాటిపై ఆధారపడిన వారు ఉపాధి కోల్పోవాల్సి వస్తోంది.

**అప్పట్లో**
కొన్ని సంవత్సరాల క్రితం వరకు చేతి వాచ్‌ల వాడకం ఎక్కువగా ఉండేది. రకరకాల వాచ్‌లు మార్కెట్‌లో లభించేవి. దీంతో వాటిని రిపేర్ చేసేవారు వీధికొకరు దర్శనమిచ్చేవారు. సమయం చూసుకోవడానికి ప్రతి ఒక్కరి చేతిపై వాచ్ దర్శనమిచ్చేది. ఇప్పటి ఎలక్ట్రానిక్ గడియారాలు ఐదేళ్లకు మించి పని చేసే పరిస్థితి లేదు. ఇవి ఎక్కువ రిపేర్లకు కూడా సహకరించవు. గతంలో రిపేర్లు వస్తే ఓవరాయిల్ చేస్తే సరిపోయేది. కీరాడ్స్, వాచ్‌పై గ్లాసులు, ముళ్లు ఎక్కువగా రిపేరుకు వస్తుండేవి. ఇప్పటి ఎలక్ట్రానిక్ వాచ్‌లకు బ్యాటరీలు మార్చుకుంటే సరిపోతుంది. ఇవి యూజ్ అండ్ త్రో లెక్కనే పనిచేస్తుండడంతో వాచ్‌లు రిపేరు చేసేవారికి చేతినిండా పనిలేకుండా జీవనోపాధి కోల్పోతున్నారు. ప్రస్తుతం వాచ్‌లు రిపేరు చేసేవారు పట్టణాలలో షాపుల ముందు చిన్న చెక్కబల్ల పెట్టుకొని పనిచేస్తున్నారు.




**సర్వం స్మార్ట్‌ఫోన్ల మయం**
ఒకప్పుడు రైతులు, విద్యార్థులు, అన్ని వర్గాల వారు ఉదయాన్నే నిద్రలేవడానికి గడియారంలో అలారం పెట్టుకునేవారు ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. సెల్‌ఫోనే సర్వం అన్నట్లుగా ఉంది. తేదీ, సమయంతోపాటు అలారం సౌకర్యం ఇస్తుండడంతో గడియారం అవసరమే లేకుండా పోయింది. ప్రతి ఒక్కరి చేతుల్లోకి స్మార్ట్‌ఫోన్లు రావడంతో వాటిల్లోనే టైం చూసుకుంటుండడంతో వాచ్‌లపై ఆసక్తి తగ్గిపోయింది.

**23 ఏళ్లుగా ఈ వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నా**



23 సంవత్సరాలుగా గడియారాల రిపేరు వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నా. అలవాటైన వృత్తి కాబట్టే వదల్లేకపోతున్నా. ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ యుగం నడుస్తోంది. దీంతో గడియారాలకు ఆదరణ కరువైంది. ఒకప్పుడు వాచ్ రిపేరు మెకానిక్‌లను వాచ్ మాస్టర్ అని ఎంతో ఆప్యాయంగా పలకరించేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు.
– దశరథ, వాచ్ మెకానిక్, సీతారామపురం

# సాక్షి
## శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం ၊ 5 ၊ జూన్ ၊ 2024






**సోమశిలలో 7.344 టీఎంసీలు**

సోమశిల: జలాశయంలో మంగళవారానికి 7.344 టీఎంసీలు ఉన్నాయి. దిగువకు 210 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



**బంగారం ధరలు**

| | |
|---|---|
| 24 క్యారెట్లు (10 గ్రా) | రూ.74,330 |
| 22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా) | రూ.6,657 |
| 3 శాతం జీఎస్టీతో | రూ.6,857 |
| నవర (8 గ్రా) | రూ.54,856 |

గరిష్టం/కనిష్టం
39.2 /28.6

**వాతావరణం**

వాతావరణంలో తేమ 63 శాతం ఉంది. జిల్లాలో మంగళవారం అక్కడక్కడ వాతావరణ మేఘావృతంగా ఉంటుంది. కొన్ని చోట్ల ఉక్కపోత ఉండనుంది.



పోస్టల్ బ్యాలెట్ వివరాలను రాజకీయ పార్టీల ఏజెంట్లకు చూపిస్తున్న సిబ్బంది



పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తున్న సిబ్బంది



ఈ వీఎంలో ఓట్లను లెక్కిస్తున్న కౌంటింగ్ సిబ్బంది

## న్యూస్‌రీల్

### డీసీసీబీ చైర్మన్ పదవికి కామిరెడ్డి రాజీనామా



నెల్లూరు (వీఆర్సీసెంటర్): జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ) చైర్మన్ పదవికి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మంగళవారం రాజీనామా చేశారు. రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడంతో ఆయన మనస్తాపానికి గురై తన పదవికి రాజీనామా చేసి పత్రాన్ని డీసీసీబీ సీఈఓ శ్రీనివాసరావుకు పంపారు. 2021 జూలై 17వ తేదీ నుంచి ఆయన డీసీసీబీ చైర్మన్‌గా పదవిలో కొనసాగుతున్నారు. 2024 జూలై 17వ తేదీ వరకు పదవీకాలం ఉన్నప్పటికి ఒకటిన్నర నెల ముందుగానే ఆయన రాజీనామా చేశారు.

### కార్యకర్త నుంచి ఎమ్మెల్యే స్థాయికి..

- కష్టాలను అధిగమించి ప్రత్యర్థితో పోరాడి గెలిచిన తాటిపర్తి

యర్రగొండపాళెం: వైఎస్సార్‌సీపీకి 15 ఏళ్లుగా నిజాయతీగల కార్యకర్తగా పనిచేసిన తాటిపర్తి చంద్రశేఖర్‌కు ఫలితం దక్కింది. మంగళవారం జరిగిన కౌంటింగ్‌లో ఎమ్మెల్యేగా ఆయన ఘన విజయం సాధించారు. సింగరాయకొండలో సామాన్య కార్యకర్తగా పని చేస్తున్న ఆయన్ను గుర్తించిన ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యర్రగొండపాళెం (ఎస్సీ) టికెట్ ఇచ్చి గౌరవించారు. ఆ గౌరవాన్ని నిలుపుకోవడానికి నియోజకవర్గానికి కొత్త అభ్యర్థి అయినా గ్రామ స్థాయి కార్యకర్త నుంచి మండల స్థాయి నాయకుల వరకు ఆయన కలుపుకొనిపోయారు. నాయకుల మధ్య ఉన్న వర్గ విభేదాలను ఆయన ఎంతో సహనంతో పరిష్కరించగలిగారు. అందరినీ సమన్వయ పరచడంలో ఆయన అనేక ఒత్తిళ్లను ఎదుర్కొన్నారు. అనతి కాలంలోనే నియోజకవర్గంలో ఉన్న సమస్యలను తెలుసుకుని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వచ్చారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న నీటి సమస్యను వెనువెంటనే పరిష్కరించగలిగారు. అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను తన సొంత నిధులతో మరమ్మతులు చేయించి ఆయా ప్రాంత ప్రజల మన్ననలు పొందారు. ప్రత్యర్థి టీడీపీ వర్గానికి చెందిన వారు అడుగడుగునా పెట్టిన కష్టాలను ఎదుర్కొంటూ ఆయన ఎన్నికల్లో ముందుకు సాగారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీ చేస్తున్న కార్యక్రమాలకు అభ్యంతరం చెబుతూ ఆర్వోకు ఫిర్యాదు చేయడం, కేసులు నమోదు చేయించడం వంటి కష్టాలను సైతం అధిగమించి ప్రత్యర్థితో పోరాడిన ఆయనను నియోజకవర్గ ప్రజలు 5,477 ఓట్ల మెజార్టీతో గెలిపించారు. తన స్వగ్రామమైన సింగరాయకొండలో చేసిన స్వచ్ఛంద సేవలు ఈ ఎన్నికల్లో బాగా పని చేశాయని చెప్పవచ్చు. తాటిపర్తి చంద్రశేఖర్ వదిన, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు వనజ, ఆయన భార్య భాగ్యసీమ చౌదరి, కుమార్తె ఆకాంక్ష ఇంటింటికీ తిరిగి చేసిన ప్రచారం నియోజకవర్గ ప్రజలు గుర్తించి వారికి తగిన ఫలితాన్ని అందించారు. వైఎస్సార్ సీపీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, సచివాలయాల కన్వీనర్లు ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవటానికి తమ స్థాయికి మించి కష్టపడ్డారని చెప్పవచ్చు.

### కౌంటింగ్ వేళ బయటకు రాని జనం

గూడూరు రూరల్ : 2024 ఎన్నికల అనంతరం కౌంటింగ్ ఎప్పుడు జరుగుతుందోనని ఎదురు చూసిన ప్రజలు మంగళవారం ఎన్నికల కౌంటింగ్ మొదలైనప్పటి నుంచి బయటకు రాకుండా ఇళ్లకే పరిమితమయ్యారు. నిత్యం రద్దీగా ఉండే బజారు వీధి, ముత్యాలపేట రోడ్డు, ఆస్పత్రి రోడ్డు మంగళవారం ప్రజలు లేక నిర్మానుష్యంగా మారాయి. దీనికితోడు విజయావకాశాలు ఉండే పార్టీల నాయకులు, కార్యకర్తలు ముందస్తుగా బాణసంచా కాల్చి సంబరాలు చేసుకుంటే వివాదాలు ఏర్పడే అవకాశం ఉందని ముందస్తుగా పోలీసులు ఎక్కడిక్కడ బందోబస్తును పటిష్టం చేశారు. ఈ క్రమంలో రైల్వేస్టేషన్, బజారు వీధి, సంగం థియేటర్, ఆస్పత్రి రోడ్డు, గాంధీబొమ్మ కూడలి, బనిగేసాహెబ్ పేట, ప్రముఖుల ఇళ్ల వద్ద భారీ బందోబస్తు నిర్వహించారు.

# కూటమిదే విజయం



ప్రభాకర్‌రెడ్డి



ప్రశాంతిరెడ్డి



కాకర్ల సురేష్



ఆనం



నారాయణ



కృష్ణారెడ్డి



సోమిరెడ్డి



నాగేశ్వరరావు



శ్రీధర్‌రెడ్డి

- ఎనిమిది స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు గెలుపు
- ఆత్మకూరు, ఉదయగిరిలో ఉత్కంఠగా సాగిన కౌంటింగ్
- నెల్లూరు పార్లమెంట్ సైతం టీడీపీ ఖాతాలోనే

**నెల్లూరు జిల్లాలో అసెంబ్లీ, నెల్లూరు పార్లమెంట్ విజేతలు**

| నియోజకవర్గం | విజేత | ప్రత్యర్థి | మెజార్టీ |
|---|---|---|---|
| ఉదయగిరి | కాకర్ల సురేష్ | మేకపాటి రాజగోపాల్‌రెడ్డి | 9,621 |
| ఆత్మకూరు | ఆనం రామనారాయణరెడ్డి | మేకపాటి విక్రమ్‌రెడ్డి | 7,576 |
| నెల్లూరు సిటీ | పొంగూరు నారాయణ | ఎండీ ఖలీల్ అహ్మద్ | 72,489 |
| కావలి | కావ్య కృష్ణారెడ్డి | రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి | 30,948 |
| సర్వేపల్లి | సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి | కాకాణి గోవర్ధన్‌రెడ్డి | 15,994 |
| కోవూరు | వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి | నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి | 54,583 |
| కందుకూరు | ఇంటూరు నాగేశ్వరరావు | బుర్రా మధుసూదన్‌యాదవ్ | 18,558 |
| నెల్లూరు రూరల్ | కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి | ఆదాల ప్రభాకర్‌రెడ్డి | 34,139 |
| **నెల్లూరు పార్లమెంట్** | | | |
| | వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి | వేణుంబాక విజయసాయిరెడ్డి | 2,45,902 |

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో కూటమినే విజయం వరించింది. ఎనిమిది అసెంబ్లీ స్థానాలతో పాటు పార్లమెంట్ స్థానంలో కూడా టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. సింహపురి చరిత్రలో టీడీపీ తొలిసారిగా క్లీన్ స్వీప్ చేయడం ఇదే ప్రప్రథమంగా చెప్పొచ్చు. జిల్లాలో ఆత్మకూరు అభ్యర్థి ఆనం 7,576 ఓట్లు,, ఉదయగిరి టీడీపీ అభ్యర్థి 9,621 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా, మిగతా అభ్యర్థులందరూ భారీ మెజార్టీలతో గెలుపొందారు. కౌంటింగ్ ప్రారంభం నుంచి కూడా ఆత్మకూరు, ఉదయగిరి, సర్వేపల్లి, కావలి, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొదటగా పలు రౌండ్లలో వైఎస్సార్‌సీపీ, ఆధిక్యం సాధించినా అంతిమంగా టీడీపీ ఖాతాలోకే వెళ్లాయి. తొలిరౌండ్ నుంచి నెల్లూరు నగరం, కోవూరు నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు ఆధిక్యం కొనసాగించారు. ఈ రెండు నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందారు. నెల్లూరు పార్లమెంట్ సెగ్మెంట్‌లో తొలి రౌండ్ నుంచి టీడీపీకి మెజార్టీ కనిపించింది.

**ఎన్నికలు హోరాహోరీగా సాగినా..**

ఈ సార్వత్రిక ఎన్నికలు ప్రధాన రాజకీయ పార్టీల మధ్య హోరాహోరీగా సాగాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదల నుంచి ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారం హోరెత్తించి రాజకీయ వ్యూహ ప్రతివ్యూహలతో ముందుకెళ్లారు. అధికార పక్షం మాత్రం ప్రభుత్వం చేసిన సంక్షేమం నమ్ముకుని వెళ్లింది. కూటమి మాత్రం ధన ప్రవాహంతో ఎన్నికల్లోకి వెళ్లింది. ప్యాకేజీలతో లీడర్లను, నోట్ల కట్టలతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారు. చివరకు సంక్షేమం కంటే ధన ప్రవాహమే పని చేసిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులే విజయం సాధించారు.

**ఏకపక్షంగా సాగిన నెల్లూరు సిటీ**

నెల్లూరు నగర అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా సాగాయి. నగర నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా ముస్లిం మైనార్టీకి చెందిన ఓ సామాన్య వ్యక్తి ఖలీల్ అహ్మద్‌కు వైఎస్సార్‌సీపీ అవకాశం కల్పించింది. టీడీపీ మాత్రం మాజీ మంత్రి నారాయణను రంగంలోకి దింపింది. ఎన్నికల్లో నారాయణ నోట్ల కట్టలను ప్రవహించేలా చేశారు. లీడర్లను లక్షలకు లక్షలు ఇచ్చి కొనుగోలు చేశారు. ఓటర్లకు వేల రూపాయలు పంచి పెట్టడంతో ఫలితాలు ఏకపక్షంగానే వచ్చాయి. కోవూరులో టీడీపీకి భారీ ఆధిక్యం వచ్చింది. నెల్లూరు రూరల్, కావలి, కందుకూరు నియోజకవర్గాల్లో తొలి రౌండ్ నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులే ముందంజలో ఉన్నారు. సర్వేపల్లిలో వైఎస్సార్‌సీపీ తొలి మూడు రౌండ్లలో మెజార్టీ వచ్చినా ఆపై రౌండ్లలో టీడీపీకే మెజార్టీ వచ్చింది.

**టీడీపీ ఖాతాలోనే నెల్లూరు పార్లమెంట్**

నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఖాతాలోకి వెళ్లింది. పార్లమెంట్ సెగ్మెంట్‌లో తొలి రౌండ్ నుంచి ఎన్నికల ఫలితాల్లో టీడీపీదేపై చేయిగా మారింది.. చివరి రౌండ్ వరకు టీడీపీకే మెజార్టీ వచ్చింది. 2,45,902 ఓట్లతో వేమిరెడ్డి విజయం సాధించారు.

## ప్రశాంతంగా సాగిన ఎన్నికల కౌంటింగ్

- పక్కా ఏర్పాట్లతో ప్రశంసలు పొందిన అధికార యంత్రాంగం



కౌంటింగ్ కేంద్రంలో ఈవీఎంలో ఓట్లను ఏజెంట్లకు చూపిస్తున్న కౌంటింగ్ సిబ్బంది

నెల్లూరు(దర్గామిట్ట): సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపునకు జిల్లా యంత్రాంగం పక్కా ఏర్పాట్లు చేయడంతో అందరి ప్రశంసలు పొందింది. వాహనాల పార్కింగ్ వద్ద నుంచి సిబ్బందిని, ఏజెంట్లను, మీడియా ప్రతినిధులను కౌంటింగ్ కేంద్రానికి తీసుకురావడంలోనూ, సెల్‌ఫోన్లు తదితరాలను భద్రపరచడంలోనూ అందరికి ఆహారం, నీరు తదితరాలు అందించడంలోనూ, వేసవి తీవ్రత నేపథ్యంలో అవసరమైన వైద్య సేవలను సిద్ధం చేయడంలోనూ జిల్లా యంత్రాంగం, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరినారాయణన్ నేతృత్వంలో పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. ఇక ప్రధాన ఓట్ల లెక్కింపు కూడా ప్రణాళికాబద్ధంగా ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనల మేరకు పూర్తి స్థాయిలో చేయడంలో జిల్లా అధికార యంత్రాంగం అందరూ మెచ్చేలా విధులు నిర్వహించింది. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరినారాయణన్ ఓ వైపు నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలిస్తూనే మరో వైపు మిగిలిన 8 నియోజకవర్గాలకు సంబంధించి జరుగుతున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. కందుకూరు నియోజకవర్గం 20 రౌండ్లలో, కావలి 23 రౌండ్లు, ఆత్మకూరు 20 రౌండ్లు, కోవూరు 24 రౌండ్లు, నెల్లూరుసిటీ 18 రౌండ్లు, నెల్లూరు రూరల్ 21 రౌండ్లు, ఉదయగిరి 24 రౌండ్లు, సర్వేపల్లి 21 రౌండ్లలోనూ పూర్తి చేశారు. ఓట్ల లెక్కింపు నిర్దేశించిన సమయానికి పూర్తి చేయడంతో పాటు రౌండ్ల వారీగా ఎప్పటికప్పుడు ఫలితాలను సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా మీడియాకు అందచేశారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు శాఖ ఓట్ల లెక్కింపు జరుగుతున్న ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాల వద్ద విస్తృతమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

# నీట్ ఫలితాల్లో నెల్లూరు టాపర్లు

నెల్లూరు(అర్బన్): ఎంబీబీఎస్, బీడీఎస్ వంటి డాక్టర్ కోర్సుల్లో చేరేందుకు జాతీయ స్థాయిలో మే నెల 5న నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షల ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 4,061 మంది పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 3,996 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 74 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జాతీయ స్థాయిలో ఎయిమ్స్ వంటి ఉన్నత స్థాయి వైద్య విద్యా సంస్థల్లో, రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో సీటు సాధించాలనే పట్టుదలతో ఎన్‌టీఏ విధించిన కఠిన నిబంధనలతో పరీక్షలు రాశారు. జిల్లాలో అక్షర విద్యాలయం, వీఆర్ ఐపీఎస్ , గీతాంజలి ఇంజినీరింగ్ , కావలి ఆర్‌ఎస్‌ఆర్ ఇంజినీరింగ్ కళాశాల, తడలోని పద్మావతి సీబీఎస్‌ఈ, గూడూరు శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో పరీక్షలు జరిగాయి.

జిల్లాలో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులు నీట్ ఫలితాల్లో పలువురు విద్యార్థులు జాతీయ స్థాయిలో మంచి ర్యాంకులు సాధించారు. నగరానికి చెందిన కె.సందీప్‌చౌదరి 720 మార్కులతో 1వ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. కె.వెంకటసాత్విక్ 715 మార్కులతో 106వ ర్యాంకు , సౌరభ్‌రెడ్డి 715 మార్కులతో 135 ర్యాంకు, బి.షణ్ముఖశ్రీశశాంక్ 705 మార్కులతో 1310 ర్యాంకును సాధించారు.

**కార్డియాలజిస్ట్‌నవుతా**



మా తల్లిదండ్రులు సుగుణమ్మ, పెంచలరెడ్డి. తండ్రి ప్రైవేట్ ఉద్యోగి. కష్టపడి నన్ను చదివించారు. నాకు 658 మార్కులు వచ్చాయి. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదివాను. నేను కార్డియాలజిస్ట్ అవుతా. ప్రజలకు సేవ చేస్తాను.

– తానా దీక్షిత, రాపూరు

**న్యూరోసర్జన్ అవుతా**



మా తల్లిదండ్రులు హేమలత, నారాయణ. మా తండ్రి చిన్న పాటి స్వర్ణకారుడు. నాకు చదువంటే ఇష్టం. మా తల్లిదండ్రులు కష్టం చేసి నన్ను చదివించారు. నేను డాక్టర్ కోర్సు పూర్తి చేసి అనంతరం న్యూరో సర్జన్‌గా సూపర్ స్పెషాలిటీ కోర్సు చేసి ప్రజలకు వైద్య సేవలందిస్తా

– ఎం.యశ్వంత్‌కుమార్, ఆచారివీధి, నెల్లూరు

# కొండెక్కిన చికెన్ ధరలు

సీతారామపురం: కొద్ది రోజులుగా చికెన్ ధరలు కొండెక్కి కూర్చొన్నాయి. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో చికెన్ ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఇటీవల వరకు రూ.200 పలికిన కేజీ చికెన్ ధర ఇప్పుడు ఏకంగా రూ.300కు చేరడంతో సామాన్యులు హడలిపోతున్నారు. స్కిన్ లెస్ కేజీ రూ.330, బోన్‌లెస్ కేజీ రూ.350 వంతున విక్రయిస్తుండడంతో పొయ్యి మీదకు చేరకముందే మాంసం ధరలు మండిపోతున్నాయి. ముక్క లేనిదే ముద్ద దిగని కొందరు మాంసం ప్రియులు మాత్రం కేజీ చికెన్‌కు బదులు అర కేజీతో సర్దుకుంటున్నారు. వేసవి తీవ్రత నేపథ్యంలో కోళ్ల ఉత్పత్తి తగ్గిపోవడంతో డిమాండ్ అధికమైందని, దీంతో చికెన్ ధరలు భారీగా పెరిగాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. చికెన్ ధరలు అమాంతంగా పెరగడంతో కనీసం కూరగాయలతో సరిపెట్టుకుందామనుకున్నా.. అవి కూడా ధరలు మండిపోతున్నాయి. దీంతో ఏదైనా ఒకటే కదా అని చికెన్ ప్రియులు సరిపెట్టుకున్నారు.



- కొన్ని పెట్రోలు బంకుల్లో మోసాలు
- లీటర్‌కు 200 ఎంఎల్ తక్కువగా వస్తున్న వైనం
- జిల్లాలో రోజుకు సగటున 14 లక్షల లీటర్ల డీజిల్, పెట్రోలు విక్రయాలు
- తనిఖీలు జరుగుతున్నా యథేచ్ఛగా మోసాలు
- కేసులు నమోదవుతున్నా ఆగని అక్రమాలు

| |
|---|
| జిల్లాలో పెట్రోల్ బంకులు **200** |
| రోజు అమ్మే డీజిల్ (సగటున) **8** లక్షల లీటర్లు |
| రోజు విక్రయించే పెట్రోలు (సగటున) **6** లక్షల లీటర్లు |

# కొలతల్లో కోత

ప్రతి రోజూ కొత్తగా రోడ్డెక్కే వాహనాలు పెరుగుతున్నాయి. ఫలితంగా ఇంధన వినియోగం పెరిగింది. దీంతో కొందరు పెట్రోలు బంకుల నిర్వాహకులు అక్రమార్జనకు తెరలేపారు. పలు చోట్ల కల్తీ జరుగుతుండగా.. వినియోగదారులను బురిడీ కొట్టించి తక్కువ ఇంధనం పోస్తున్నారు. బంకుల్లో కనీస సౌకర్యాలను కల్పించడం లేదంటూ వాహనదారులు గగ్గోలు పెడుతున్న ఘటనలు జిల్లాలో నిత్యం వెలుగు చూస్తున్నాయి.. తనిఖీలు నిర్వహించి అంతా సక్రమమేనా? లేదా? అంటూ అసలు సంగతి తేల్చాల్సిన పౌర సరఫరాలశాఖ అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడటం లేదు. తూనికలు, కొలతలుశాఖ అధికారులు మాత్రం ఫిర్యాదులపై సందించి తనిఖీలు చేస్తున్నా పెట్రోలు బంకుల్లో మోసాలు మాత్రం ఆగడం లేదు.



సాక్షిప్రతినిధి, నెల్లూరు: జిల్లాలో నెల్లూరు నగరంతో పాటు పలు రూరల్ ప్రాంతాల్లోని పెట్రోల్ బంకుల్లో మోసాలకు అంతేలేదు. డీజిటల్ మీటర్లకు ప్రత్యేకంగా చిప్‌లు ఏర్పాటు చేసి డీజిల్, పెట్రోలు కొలతల్లో కోతలతో వాహనదారులను దోచుకుంటున్నారు. నగరంలోని పలు పెట్రోలు బంకులతో పాటు కోవూరు, జాతీయ రహదారుల వెంబడి ఉన్న కొని బంకుల్లో కూడా మోసాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. నిబంధనల ప్రకారం లీటరుకు 5 ఎంఎల్ ఇంధనం తక్కువ రావొచ్చు. అంతకంటే ఎక్కువగా వస్తే మాత్రం అనుమానించాల్సిందే. కొన్ని బంకుల్లో 50 ఎంఎల్ నుంచి 100 ఎంఎల్ వరకు తేడా వస్తున్నట్లుగా వాహనదారులు వాపోతున్నారు. తూనికలు, కొలతల శాఖ అధికారులు అడపాదడపా చేసిన తనిఖీల్లో కూడా భారీగానే మోసాలు వెలుగులోకి వచ్చాయి. నెల్లూరు, ఆత్మకూరు, బుచ్చిరెడ్డిపాళెం, ఉదయగిరి, కావలి ప్రాంతాల్లోని పెట్రోలు బంకుల్లో అధింకగా మోసాలు జరుగుతున్నట్లు ఆరోపణలున్నాయి. బంకుల్లో కేటుగాళ్లు పెట్రోల్, డీజిల్‌లో రేషన్, తెల్ల కిరోసిన్‌ను కలిపి విక్రయిస్తున్నారని, దీంతో వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఆయిల్ నిల్వల ట్యాంకర్ల నుంచి బంకుకు సరఫరా చేసే క్రమంలోనే కల్తీ జరుగుతున్నట్లుగా ఆరోపణలున్నాయి. ఇప్పటికి కొన్ని చోట్ల తాగు నీరు, మూత్రశాలలు ఇతరత్రా సౌకర్యాలు అందుబాటులో లేవు.

**కన్నెత్తి చూడని అధికారులు..**

రికార్డుల్లో చూపినట్లుగా నిల్వలున్నాయా లేదా.. నిర్వహణ తీరు తదితర అంశాలను పరిశీలించాల్సిన బాధ్యత పౌరసరఫరాల శాఖది. పెట్రోలు, డీజిల్‌ను సరిగ్గా కొడుతున్నారా.. వాహనాల్లో నింపే క్రమంలో అక్రమాలేమైనా జరుగుతున్నాయా.. ఇంధనం పోసే యంత్రాలను తూనికలు, కొలతల శాఖాధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలి.. జిల్లా పౌరసరఫరాల శాఖాధికారులు పరిస్థితి మరీ దారుణంగా ఉంది. అసలు తమ పరిధిలో ఉన్న బంకుల్లో ఎంత మేర నిల్వలున్నాయో కూడా చెప్పలేకపోతున్నారు. తూనికలు, కొలతలు శాఖ అధికారులు మాత్రం అడపా దడపా తనిఖీలు నిర్వహిస్తు కేసులు నమోదు చేస్తున్నారు. అయినా కూడా మోసాలు మాత్రం అడ్డుకట్టపడలేకపోతున్నాయి.

**చట్టాలు తెలుసుకొందాం**

వినియోగదారుల పరిరక్షణ చట్టం 1986లోని 13 (సీ) సెక్షన్ ప్రకారం ఇంధనం కొనుగోలు చేసే ముందు స్వచ్ఛతను పరీక్షించుకోవచ్చు. ప్రతి పెట్రోలు బంకు నిర్వాహకులు స్వచ్ఛతను పరిశీలించే ఫిల్టర్ పేపర్లు, సాంద్రతను పరీక్షించుకునేందుకు హైడ్రోమీటర్, థర్మామీటర్లను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి. నాణ్యతను పరీక్షించుకోవడానికి ముందుకొచ్చే వారికి అందించాలి. పెట్రోలు, డీజిల్ సక్రమంగానే కొడుతున్నారా లేదా అని పరీక్షించుకునేందుకు వీలుగా 5 లీటర్ల పావులు (జార్) కూడా అందుబాటులో ఉంటాయి.



కౌంటింగ్ ఏజెంట్లను తనిఖీ చేస్తున్న సిబ్బంది



కౌంటింగ్ కేంద్రం వద్ద ఏజెంట్లు



ఏజెంట్లను లోపలికి పంపిస్తున్న పోలీసులు

# ప్రశాంతంగా ముగిసిన కౌంటింగ్ ప్రక్రియ

నెల్లూరు(క్రైమ్): పటిష్ట భద్రత.. విస్తృత తనిఖీలు.. మొబైల్ పార్టీల పహారా నడుమ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంగళవారం శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగింది. కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. కౌంటింగ్ ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు, ఇటు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఎస్పీ కె.ఆరీఫ్ హఫీజ్ పర్యవేక్షణలో కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరిగింది. పోలీసు అధికారులు తెల్లవారుజాము నుంచే కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది అందర్నీ క్షుణ్ణంగా తనిఖీలు చేసిన అనంతరం కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన లెక్కింపు ప్రక్రియ సాయంత్రంతో ముగిసింది. కౌంటింగ్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అప్రమత్తమయ్యారు. అన్ని స్టేషన్ల పరిధిలో 144 సెక్షన్‌ను విధించారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి పికెట్‌లు ఏర్పాటు చేశారు. అల్లర్లు సృష్టించే అవకాశం ఉన్న రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్‌ను పలుచోట్ల ముందస్తు బైండోవర్‌లు చేశారు. మొబైల్‌పార్టీలు స్టేషన్ పరిధిలో అన్నీ ప్రాంతాల్లో తిరుగుతూ ఎక్కడ చిన్నపాటి అల్లర్లు జరగకుండా చర్యలు తీసుకున్నారు. గురువారం వరకు జిల్లాలో 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉంచారు. జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలో పోలీసు గస్తీని ముమ్మరం చేశారు. ఆరు పోలీసుస్టేషన్ల పరిధిలో స్థానిక పోలీసు అధికారులు తమ సిబ్బందితో కలిసి అన్ని ప్రాంతాల్లో తిరుగుతూ శాంతియుత వాతావరణానికి ఇబ్బందులు కలగకుండా చూశారు. మొత్తంగా ఎన్నికల కౌంటింగ్ సజావుగా, ప్రశాంతంగా ముగిసింది.



కౌంటింగ్ కేంద్రం వద్ద పోలీసు బలగాలు



ఈవీఎంలను తీసుకెళ్తున్న సిబ్బంది



ఆల్కాహాల్ టెస్ట్ చేస్తున్న పోలీసులు

## క్లుప్తంగా

### నీట్‌లో 'కిశోర్స్ రత్నం' విజయకేతనం



విద్యార్థినికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న విద్యాసంస్థల నిర్వాహకులు

నెల్లూరు(అర్బన్): నీట్ ఫలితాల్లో తమ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారని డాక్టర్ కిశోర్స్ రత్నం విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రామ్మూర్తి నాయుడు పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను మాగుంట లేఅవుట్లోని విద్యాసంస్థలో మంగళవారం అభినందించారు. ఆయన మాట్లాడుతూ 21 మంది విద్యార్థులతో నీట్ అకాడమీని ప్రారంభించామని చెప్పారు. నాగసింధు (646), నిత్యశ్రీ (626), శరణ్య (556), తపస్వి (526), బిందు (522), తిలగవతి (476) మార్కులను సాధించారని వివరించారు. వీరిని విద్యాసంస్థల డైరెక్టర్లు కృష్ణకిశోర్, వాసంతి కిశోర్‌లు, రోషిణి అభినందించారు. ప్రిన్సిపల్ మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సిమెంట్ లారీ బోల్తా



రోడ్డు పక్కన పడిపోయిన సిమెంట్ బస్తాలు

మర్రిపాడు: మండల కేంద్రంలోని మర్రిపాడు వద్ద నెల్లూరు – ముంబై జాతీయ రహదారిపై మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ కడప నుంచి సిమెంట్ లోడుతో నెల్లూరుకు వెళ్తుండగా మర్రిపాడు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సిమెంట్ బస్తాలు రోడ్డు పక్కన పడిపోయాయి. డ్రైవర్‌కు ఎటువంటి గాయాలు కాలేదు. సమాచారం అందుకున్న మర్రిపాడు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుంటున్నారు.

### కోవూరులో ఆత్మకూరు చిన్నారి



రూప

ఆత్మకూరు: ఈ చిత్రంలో కనిపిస్తున్న చిన్నారి కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఉంది. తన పేరు రూప అని, తమ ఊరు ఆత్మకూరని చెబుతోందని, తల్లిదండ్రులు తీసుకెళ్లాలని ఆత్మకూరు ఎస్సై కె.ముత్యాలరావు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడారు. తన తల్లిదండ్రుల పేర్లు సరిత, బాలు అని, తమ్ముడు పేరు శరణ్‌దాస్ అని చెబుతోంది. తల్లిదండ్రులు కోవూరుకు వెళ్లి చిన్నారని తీసుకెళ్లాలని ఆయన పేర్కొన్నారు.

## పెంచలకోనలో భారీ వర్షం



రాపూరు: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ప్రజలు ఉద యం నుంచి ఎండవేడిమి, ఉక్కపోతతో అల్లాడారు. సాయంత్రం ఒక్కసారిగా వాతా వరణంలో మార్పు వచ్చి గాలి, ఉరుములతో భారీ వర్షం కురిసింది. రాపూరు తదితర గ్రామాల్లో చల్లని గాలులు వీయడంతోపాటు చిరుజల్లులు కురిశాయి. వాతావరణం చల్లపడడంతో ప్రజలు ఉపశమనం పొందారు.

## ఎన్ఎంఎంఎస్‌లో విద్యార్థుల ప్రతిభ

పెళ్లకూరు: జాతీయ ఉపకార వేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్) ఫలితాల్లో తాళ్వాయిపాడు, చెంబేడు, పాలచ్చూరు, నెలబల్లి పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చూపారు. తాళ్వాయిపాడు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన వంకపూరి నేత్విక, మేకల అంకిత, పాగల దినేష్‌రెడ్డి, చెంబేడు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన లొక్కు గురుచరణ్, అంజూరు తేజశ్రీ, సమాధి తనూషా, పిన్నాబత్తిన వర్షిణి, పుట్టు గురువిష్ణు, పాలచ్చూరుకు చెందిన శ్రావ్య, నెలబల్లికి చెందిన హర్ష ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉపకార వేతనానికి ఎంపికయ్యారు. వారిని ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు.

## నేత్రదానం

చిల్లకూరు: గూడూరు పట్టణంలోని కుమ్మరివీధికి చెందిన పేటేటి కొండయ్య (89) మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న సునీతా సేవా సంస్థ నిర్వాహకులు కొండయ్య కుటుంబసభ్యులైన రమేష్‌ను సంప్రదించి నేత్రదానం చేసేలా ఒప్పించారు. అనంతరం మోడ్రన్ ఐ కేర్ ఆస్పత్రి వారికి సమాచారం ఇచ్చారు. వారు మంగళవారం అక్కడికి చేరుకుని నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు సారంగం శ్రీనివాసులు మాట్లాడుతూ ఎవరైనా నేత్రదానం చేయాలనుకునే వారు 94404 55947, 94905 60404 ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## కండలేరులో 6.602 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో మంగళవారం నాటికి 6.602 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 15 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 20, లోలెవల్ కాలువకు 10 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

కోవూరు: పొట్టకూటి కోసం ఒడిశా నుంచి వచ్చిన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు.. సుజిత్ గడ్కర్ (35)కు వివాహమైంది. అక్కడ భార్యాభర్తల మధ్య గొడవలు జరిగాయి. దీంతో అతను మరో మహిళతో కలిసి రెండు నెలల క్రితం కోవూరు మండలం పోతిరెడ్డిపాళెం సమీపంలో ఉన్న ఓ లేఅవుట్ వద్దకు వచ్చి అక్కడే పలువురు ఒడిశా కూలీలతో కలిసి పని చేసుకుంటూ జీవిస్తున్నారు. సదరు మహిళతో మంగళవారం సుజిత్‌కు గొడవ జరిగింది. దీంతో ఆమె లేఅవుట్ నుంచి బయటకు వచ్చి ఆటో ఎక్కి వెళ్లిపోయింది. దీంతో సుజిత్ మనస్తాపానికి గురయ్యాడు. ఓ బిల్డింగ్‌లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న ఎస్సై రంగనాథ్‌గౌడ్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట రైటర్ రషీద్ ఉన్నారు.

### నిమ్మ ధరలు (కిలో)

| | |
|---|---|
| పెద్దవి | : రూ.75 |
| సన్నవి | : రూ.35 |
| పండ్లు | : రూ.25 |



### నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

| | |
|---|---|
| బ్రాయిలర్ (లైవ్) | : 156 |
| లేయర్ (లైవ్) | : 120 |
| బ్రాయిలర్ చికెన్ | : 274 |
| బ్రాయిలర్ స్కిన్‌లెస్ | : 304 |
| లేయర్ చికెన్ | : 204 |



# 'కాలం' మారింది

**సెల్‌ఫోన్ల రాకతో మారిన పరిస్థితులు**
- స్మార్ట్‌వాచ్‌లపై యువత మోజు
- వాచ్ మెకానిక్‌లకు ఉపాధి కరువు



వివిధ రకాల గోడ గడియారాలు




సీతారామపురం: మన అవసరాలు తీరుస్తూ ఎంతగానో ఉపయోగపడిన వస్తువులు మారుతున్న కాలానికి అనుగుణంగా కనుమరుగవుతుంటాయి. వాటి స్థానంలో మరొకటి వచ్చి చేరుతుంటాయి. ఇందుకు చక్కటి ఉదాహరణ గోడ గడియారాలు, చేతి వాచ్‌లు. ఒకప్పుడు టైం చూసుకోవాలంటే ఇవే ఆధారం. వాటికి మంచి ఆదరణ ఉండడంతో ప్రతి సెంటర్లో దుకాణాలుండేవి. సంబంధిత మెకానిక్‌లకు కూడా చేతినిండా పని ఉండేది. కాలక్రమేణా స్మార్ట్‌వాచ్‌లు, మొబైల్‌ఫోన్ల రాకతో వాటి వినియోగం బాగా తగ్గిపోయింది. గడియారాల దుకాణాల స్థానంలో మొబైల్‌ఫోన్ల దుకాణాలు వెలిశాయి. మెకానిక్‌లకు పని కరువవడంతో వారి జీవనం దుర్భరంగా మారింది. సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కే కొద్దీ మార్కెట్‌లో పాతవాటికి గిరాకీ తగ్గుతోంది. దీంతో వాటిపై ఆధారపడిన వారు ఉపాధి కోల్పోవాల్సి వస్తోంది.

**అప్పట్లో**

కొన్ని సంవత్సరాల క్రితం వరకు చేతి వాచ్‌ల వాడకం ఎక్కువగా ఉండేది. రకరకాల వాచ్‌లు మార్కెట్‌లో లభించేవి. దీంతో వాటిని రిపేర్ చేసేవారు వీధికొకరు దర్శనమిచ్చేవారు. సమయం చూసుకోవడానికి ప్రతి ఒక్కరి చేతిపై వాచ్ దర్శనమిచ్చేది. ఇప్పటి ఎలక్ట్రానిక్ గడియారాలు ఐదేళ్లకు మించి పని చేసే పరిస్థితి లేదు. ఇవి ఎక్కువ రిపేర్లకు కూడా సహకరించవు. గతంలో రిపేర్లు వస్తే ఓవరాయిల్ చేస్తే సరిపోయేది. కీరాడ్స్, వాచ్‌పై గ్లాసులు, ముళ్లు ఎక్కువగా రిపేరుకు వస్తుండేవి. ఇప్పటి ఎలక్ట్రానిక్ వాచ్‌లకు బ్యాటరీలు మార్చుకుంటే సరిపోతుంది. ఇవి యూజ్ అండ్ త్రో లెక్కనే పనిచేస్తుండడంతో వాచ్‌లు రిపేరు చేసేవారికి చేతినిండా పనిలేకుండా జీవనోపాధి కోల్పోతున్నారు. ప్రస్తుతం వాచ్‌లు రిపేరు చేసేవారు పట్టణాలలో షాపుల ముందు చిన్న చెక్కబల్ల పెట్టుకొని పనిచేస్తున్నారు.

**సర్వం స్మార్ట్‌ఫోన్ల మయం**

ఒకప్పుడు రైతులు, విద్యార్థులు, అన్ని వర్గాల వారు ఉదయాన్నే నిద్రలేవడానికి గడియారంలో అలారం పెట్టుకునేవారు ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. సెల్‌ఫోనే సర్వం అన్నట్లుగా ఉంది. తేదీ, సమయంతోపాటు అలారం సౌకర్యం ఇస్తుండడంతో గడియారం అవసరమే లేకుండా పోయింది. ప్రతి ఒక్కరి చేతుల్లోకి స్మార్ట్‌ఫోన్లు రావడంతో వాటిల్లోనే టైం చూసుకుంటుండడంతో వాచ్‌లపై ఆసక్తి తగ్గిపోయింది.

**23 ఏళ్లుగా ఈ వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నా**



23 సంవత్సరాలుగా గడియారాల రిపేరు వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నా. అలవాటైన వృత్తి కాబట్టే వదల్లేకపోతున్నా. ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ యుగం నడుస్తోంది. దీంతో గడియారాలకు ఆదరణ కరువైంది. ఒకప్పుడు వాచ్ రిపేరు మెకానిక్‌లను వాచ్ మాస్టర్ అని ఎంతో ఆప్యాయంగా పలకరించేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు.

– దశరథ, వాచ్ మెకానిక్, సీతారామపురం